క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో మంగళవారం స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్‌ను మేయర్ నీతూకిరణ్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ (వాసు), జిల్లా ఆర్థిక కార్యదర్శి అఫ్జల్‌బేగ్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, సురేందర్, అజర్, ముజాహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

7న పూలే విగ్రహావిష్కరణ



నిజామాబాద్‌రూరల్: మండలంలోని జాలాల్‌పూర్ గ్రామంలో విప్లవోద్యమకారుడు జ్యోతిరావుపూలే, మన్యవార్ కాన్షిరామ్ విగ్రహాలను ఈ నెల 7న ఆవిష్కరించనున్నట్లు అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు తెలిపారు. గ్రామంలో మంగళవారం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నరన్నారు. సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమకారుల వివరాలు ఇవ్వాలి



ఖలీల్‌వాడి: విద్యార్థి ఉద్యమకారుల కేసుల వివరాల అందించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ (జేఏసీ) జిల్లా అధ్యక్షుడు మైత్రి రాజశేఖర్, నాయకులు సీపీ కల్మేశ్వర్‌సింగినేవార్‌ను కోరారు. ఈమేరకు వారు మంగళవారం నగరంలో ఆయనను కలిసి, కలిసి వినతిపత్రం అందజేశారు. సీపీ సానుకూలంగా స్పందించి అతి త్వరలో కేసుల వివరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు పుప్పాల రవి, పులి జైపాల్, గంగస్ అన్వేష్, మైత్రి రాజశేఖర్, నల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం డీటీయూ ఆవిర్భావ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. ఈనెల 7న నిర్వహించే బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ధర్మ టీచర్స్ యూనియన్ (డీటీయూ) ఆవిర్భావ సభకు ఉపాధ్యాయులు, మేధావులు తరలిరావాలని కోరారు. కమిటీ సభ్యులు చంద్రశేఖర్, సుదర్శన్, రాజు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏలకు ట్రెసా సహకారం మరువలేనిది



సుభాష్‌నగర్: ట్రెసాలో వీఆర్‌ఏలు సభ్యులు కాకపోయినా.. వారి సమస్యలపై స్పందించిన ట్రెసా సహకారం మరువలేనిదని వీఆర్‌ఏ జేఏసీ జిల్లా చైర్మన్ గైని దయాసాగర్ కొనియాడారు. ఈమేరకు ట్రెసా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వంగా రవీందర్‌రెడ్డి, గౌతంకుమార్‌ను మంగళవారం హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా గైని దయాసాగర్ మాట్లాడుతూ.. వీఆర్‌ఏల సమస్యలపై ట్రెసా ఎంతో బాధ్యత తీసుకుని ఎప్పటికప్పుడు సమస్యలను పట్టించుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందన్నారు. ట్రెసాకు వీఆర్ ఏ జేఏసీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. నాయకులు నీరడి గంగాధర్, ప్రభు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

రుద్రూర్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఓట్లపు ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదబ్రాహ్మణుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

అస్తవ్యస్తంగా పార్కింగ్



పోచమ్మగల్లీకి వెళ్లే రోడ్డుపై నిలిపిన వాహనాలు



ఖలీల్‌వాడీలోని ఆస్పత్రుల ఎదుట వాహనాల పార్కింగ్

- రోడ్డుపైనే వాహనాల నిలుపుదల
- ఇబ్బందులు పడుతున్న నగరవాసులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో వాహనాల పార్కింగ్ అస్తవ్యస్తంగా మారింది. వాహనాలను నిలిపిఉంచడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పార్కింగ్ సౌకర్యం లేకుండానే భవనాల నిర్మాణాలు చేపట్టడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. భవనాల నిర్మాణాల్లో నిర్వాహకులు కనీస నిబంధనలు పాటించకున్నా అధికారులు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చేయడంతో ఈ దుస్థితి నెలకొంది.

పార్కింగ్ స్థలం లేకున్నా భవనాల నిర్మాణం..

నగరంలోని ఖలీల్‌వాడీ ప్రాంతంలో వందల్లో ప్రయివేట్ ఆస్పత్రులు వెలిశాయి. చాలావరకు ప్రయివేట్ ఆస్పత్రుల నిర్వాహకులు పార్కింగ్‌కు స్థలం లేకుండానే పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. కేవలం పదుల సంఖ్యలోనే నిబంధనల ప్రకారం ఆస్పత్రులు నిర్మించారు. వందకు పైగా ప్రయివేట్ ఆస్పత్రుల్లో కనీస నిబంధనలు లేకుండానే నిర్మాణాలు చేపట్టారు. ఒక్కో ఆస్పత్రి మూడు నుంచి ఐదు అంతస్తుల వరకు నిర్మించారు. దీంతో ఆస్పత్రులకు వచ్చే రోగుల వాహనాలు, బంధువుల వాహనాలతో పాటు ఆస్పత్రిలో పని చేసే సిబ్బంది వాహనాలు సైతం రోడ్డుపైనే పార్కింగ్ చేసే పరిస్థితి నెలకొంది.

పట్టించుకోని అధికారులు..

ఆస్పత్రుల నిర్మాణాల విషయంలో అనుమతులు ఇచ్చే మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు కనీస పర్యవేక్షణ చేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో దర్జాగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు. ఆస్పత్రులకు వైద్యారోగ్య నుంచి అనుమతులు ఇచ్చే సమయంలో కనీసం ఈ వైపు కన్నెత్తి చూడకుండానే పర్మిషన్ ఇస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వాహనదారులు పార్కింగ్‌కు ఇబ్బందులు పడుతున్నా, ఆస్పత్రుల యాజమాన్యాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నగరంలో పార్కింగ్ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

పెట్రోల్ కోసం బంకుల వద్ద బారులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల వద్ద మంగళవారం మధ్యాహ్నం ఇందనం కోసం వాహనదారులు ఎగబడ్డారు. పెట్రోల్, డీజిల్ ట్యాంకర్స్ యజమానులు, డ్రైవర్ల సమ్మె కారణంగా కొరత ఏర్పడుతుందనే ప్రచారంతో వాహనదారులు పెట్రోల్ కోసం బంకుల వద్ద బారులు తీరారు. సమ్మె విరమించారని, ఎలాంటి కొరత లేదని బంకుల్లో సిబ్బంది చెప్పున్నా.. వాహనదారులు తరలివచ్చారు. చాలామంది కార్లు, వాహనాల్లో ట్యాంక్ ఫుల్ చేసుకోవడంతో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు ఏర్పాటుచేశారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను చూసి వాహనదారులు ఎగబడుతున్నారని, సమ్మె విరమించారని పెట్రోల్ బంకుల యజమానులు పేర్కొంటున్నారు.



సిరికొండలోని పెట్రోల్ బంకు వద్ద బారులు తీరిన వాహనదారులు

సిరికొండ మండలకేంద్రంలో..

సిరికొండ: మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుల్లో మంగళవారం తీవ్ర రద్దీ నెలకొంది. పెట్రోల్ ట్యాంకర్ల సమ్మె చేపట్టారని ప్రచారం జరగడంతో పెట్రోల్ దొరుకుతుందో లేదో అని వాహనదారులు బంకులకు పరుగులు పెట్టారు. మండల కేంద్రంలో మూడు పెట్రోల్ బంకులు ఉండగా రెండింటిలో పెట్రోల్ అయిపోవడంతో మరో దాంట్లో వాహనదారులు బారులు తీరారు.



మోపాల్‌లోని పెట్రోల్ బంకు వద్ద..

'ప్రజాపాలన'ను సద్వినియోగం చేసుకోండి





మెంట్రాజ్‌పల్లిలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న డీపీవో జయసుధ.. కేశ్‌పల్లిలో..



బ్రాహ్మణ్‌పల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

- డీపీవో జయసుధ
- పలు గ్రామాల్లో కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు

జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీపీవో జయసుధ సూచించారు. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని మండలాలు, గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగాయి. ఈసందర్భంగా అర్హులైన వారు వివిధ పథకాల కోసం గ్రామసభలో దరఖాస్తులు అందజేశారు. జక్రాన్‌పల్లి, డిచ్‌పల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో కొనసాగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని డీపీవో జయసుధ పరిశీలించారు. ప్రజలకు దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆమె సూచించారు. మోపాల్ మండలంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలను నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ పరిశీలించారు. శ్రీరాంనగర్ తండాలో ప్రజల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఎక్కడైనా దరఖాస్తులను విక్రయించినట్లు తెలిస్తే చర్యలు తప్పవన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి, రాంనగర్, మల్కాపూర్(ఎం), మల్కాపూర్ తాండా, గ్రామాల్లో ఎంపీడీవో మల్లేష్, తహసీల్దార్ అనిరుద్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో డీఆర్‌డీవో చందర్‌నాయక్, ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాపూర్‌తండాలో మాట్లాడుతున్న ఎంపీడీవో



తిర్మన్‌పల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



శ్రీరాంనగర్ తండాలో..

ఉద్యమకారులు ఏకం కావాలి



మాట్లాడుతున్న ఉద్యమకారుడు ప్రసాద్

రుద్రూర్: మలిదశ తెలంగాణ ఉద్యమకారులు హక్కుల సాధన కోసం ఏకం కావాలని తెలంగాణ ఉద్యమకారుడు తీగుల్ల రాజావరప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని అక్బర్‌నగర్‌లో మంగళవారం ఉమ్మడి వర్ని మండల మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించనున్నందున ఉద్యమ ఫలాలు అందుకునేందుకు కలిసి రావాలన్నారు. తెలంగాణ ఉద్యమ కేసుల వివరాలను పోలీస్‌స్టేషన్ నుంచి సేకరించి దరఖాస్తుకు జతచేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి వెళ్లి ఉద్యమకారుల వాణిని వినిపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కులకర్ణి సంతోష్, అల్లావుద్దీన్, లాల్ మహమ్మద్, నాగనాథ్, జాకోరా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడలో హైమాస్ట్ లైట్లను జెడ్పీటీసీ రాకేశ్‌చంద్ర మంగళవారం ప్రారంభించారు. స్థానిక ప్రైమరీ స్కూల్, మార్కెట్‌యార్డు, పెద్దమ్మ ఆలయం, గొల్లకంత వద్ద హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు గంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏలేటి రమేశ్, ఎంపీటీసీలు నోముల గంగారెడ్డి, గుడాల గంగాధర్, బోండ్ల భూమన్న, జానా ముత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో సదుపాయాలపై సమీక్ష

నవీపేట : మండల కేంద్రంలోని సీహెచ్‌సీ అభివృద్ధి సొసైటీ(హెచ్‌డీఎస్) సమావేశాన్ని చైర్మన్, ఎంపీపీ సంగెం శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన హాజరుకాగా, ఆస్పత్రిలో కల్పించిన మౌళిక సదుపాయాలపై చర్చించారు. ఆస్పత్రి స్థలం కబ్జాకు గురవడంతో ఫెన్సింగ్ వైరుతో హద్దులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. రోగులకు అవసరమైన మందులతోపాటు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. జిల్లా మలేరియా అధికారి రాథోడ్ తుకారాం, మెడికల్ ఆఫీసర్ కావ్య పాల్గొన్నారు.

చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయండి

తెయూ(డిచ్‌పల్లి): దేశంలో విద్యారంగ పరిరక్షణ కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఈ నెల 12న నిర్వహించనున్న చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ప్రసాద్ పిలుపునిచ్చారు. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సెమినార్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీకరిస్తోందని ఆరోపించారు. చలో పార్లమెంట్ కార్యక్రమానికి తెయూ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. నాయకులు దినేష్, చిత్రు, సభ్యులు నవీన్, అశోక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జీజీహెచ్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి సామూహికంగా సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పుష్పగుచ్చాలు అందించారు. అలాగే గతేడాది ఆస్పత్రిలో ప్రసవించిన సౌందర్యకు సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించగా, ఆమె పుట్టిన పాపకి ప్రతిమా అని పేరు పెట్టుకున్న విషయం తెలిసిందే. కాగా ఆ పాప మొదటి పుట్టినరోజును డాక్టర్ ప్రతిమారాజ్ ఆధ్వర్యంలో జరుపుకొని, తల్లిదండ్రులు ఆశీర్వాదం తీసుకున్నారు.

ఆధ్యాత్మికం

అయోధ్య అక్షింతల శోభాయాత్ర

సిరికొండ: మండలంలోని తాటిపల్లి గ్రామంలో అయోధ్య రాముల వారి అక్షింతల శోభాయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. మహిళలు శోభాయాత్రకు మంగళహారతులతో స్వాగతం పలికారు. సర్పంచ్ మాలోతు తిరుపతి, ఉపసర్పంచ్ సంతోష్, సాగర్, అరుణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్(బోధన్): మండలంలోని వీరన్నగుట్ట లో మంగళవారం అయోధ శ్రీరాములవారి అక్షింతల శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక రామాలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ బైండ్ల రాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు శిరవేణి శంకర్, గుంజీ గంగాధర్, రాజనర్సు, రాజేందర్, అవినాష్‌గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో అక్షింతల పంపిణీ



నిజామాబాద్ సిటీ: నాడు అయోధ్య కరసేవలో పాల్గొన్న ఎల్లమ్మ గుట్ట వాసి న్యాలం ఆనంద్‌కు మంగళవారం బీజేపీ నాయకులు అయోధ్య అక్షింతలను అందజేశారు. ఆనంద్ మాట్లాడుతూ.. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం జరిగిన కరసేవలో ఎల్లమ్మ గుట్ట నుంచి అయోధ్యకు వెళ్లినట్టు తెలిపారు. ఆ రోజుల్లో ఎన్నో ఇబ్బందులు, హింస చెలరేగినప్పటికీ అయోధ్యలో రామ మందిరం నిర్మాణమే ధ్యేయంగా కరసేవకు వెళ్లినట్లు తెలిపారు. ఇన్నేళ్లకు కళ నిజమవుతున్న సందర్భంగా తన గుండె ఆనందంతో ఉప్పొంగుతోందని పేర్కొన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు స్వామి యాదవ్, లక్ష్మణ్, పంచారెడ్డి రాము, చంద్రశేఖర్ ఆజాద్, మహావీర్ రెడ్డి, రాము, గౌతమ్ కుమార్, రాంపురం గురు ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ప్రవచనాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్యనగర్ లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఉపన్యాస, భజన, ప్రవచనాలు ప్రారంభించారు. పరిషత్ ప్రతినిధి సీతారామచంద్ర స్వామి ఉపన్యాస, భజన, ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమాలు ఈ నెలా 6 వరకు (ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు) కొనసాగుతాయని తెలిపారు.

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు సన్మానం



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా ఢిల్లీలో సన్మానించారు. మంగళవారం నిర్వహించిన అయోధ్య రామమందిర సమావేశంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించినందుకు జేపీ నడ్డా ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆదేశానుసారం ప్రతి కార్యక్రమంలో పాల్గొని బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని జేపీ నడ్డా సూచించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అర్బన్‌లో పార్టీ బలోపేతం, కార్యక్రమాలపై చర్చించారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	18	30
బీర్నిసుకాయ	40	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	70	90	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,450	వెండి (కిలో)	77,400
22 క్యారెట్స్	58,506		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	210	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సలార్ 10.20, 7.20, 10.30 హాయ్ నాన్న(తెలుగు)-1.30 డెవిల్(తెలుగు)-4.25
స్క్రీన్-3	డెవిల్(తెలుగు)-10.15,7.30,10.30 సలార్(తెలుగు)- 1.10,4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు)- 11.25, 6.10, 9.45 బబుల్‌గమ్(తెలుగు)-3.00
స్క్రీన్-2	డెవిల్(తెలుగు)-11.15,6.00 సలార్(తెలుగు)-2.25 9.10
స్క్రీన్-3	బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్ (తెలుగు)-12.25 ఉమాపతి(తెలుగు)-3.15 హాయ్ నాన్న(తెలుగు)-6.45 యానిమల్(తెలుగు)-10.00
స్క్రీన్-4	డంకీ(హిందీ)-12.20 6.55 హాయ్‌నాన్న(తెలుగు)-3.40 బబుల్‌గమ్(తెలుగు)-10.15
దేవి	డెవిల్(తెలుగు)
నటరాజ్	బబుల్‌గమ్(తెలుగు)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)